www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 9 డిసెంబర్ 2023
5
వైఎస్ఆర్



రేపు గ్రూప్-2పై ఉచిత అవగాహన సదస్సు

ప్రజాశక్తి- కడప అర్బన్

నగరంలోని శ్రీ వెంకట సాయి కోచింగ్ సెంటర్‌లో ఈనెల 10న గ్రూప్-2 నోటిఫికేషన్‌పై ఉచిత అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు సంస్థ డైరెక్టర్ టి.దామోదర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీ, ఆపై విద్యార్హత కలిగిన వారికి ఇది సువర్ణ అవకాశమని పేర్కొన్నారు. నూతన సిలబస్ ప్రకారమే గ్రూప్ -2 శిక్షణ ఉంటుందని పేర్కొన్నారు. నోటిఫికేషన్‌లో పోస్టులకు జాతీయస్థాయిలో 331 ఎగ్జిక్యూటివ్, 666 నాన్ ఎగ్జిక్యూటివ్ పోస్టులున్నాయని తెలిపారు. 150 మార్కులతో ప్రతి ఆదివారమూ ప్రిలిమినరీ పరీక్ష ఉంటుందని పేర్కొన్నారు. టాపిక్ వారిగా 5 గ్రాండ్ టెస్టులు నిర్వహిస్తామని తెలిపారు. టీచింగ్‌లో విశేష అనుభవం ఉన్న సోషియాలజీ ఫ్యాకల్టీ శంకర్‌రెడ్డిచే ఉచిత అవగాహన సదస్సు ఉంటుందని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు 9346634795లో సంప్రదించాలని తెలిపారు.

ప్రశ్నించేనా?



జిల్లాలో ఒకవైపు కరువు, మరోవైపు వరద వంటి విచిత్ర పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించడం ఆసక్తిని కలిగిస్తోంది. ఖరీఫ్, రబీ సీజన్‌ల్లో వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో వ్యవసాయ రంగం కుదేలైంది. ఇటువంటి పరిస్థితులు నెలకొనడంతో జిల్లా ప్రగతి ప్రశ్నార్థకంగా మారింది. కడప నగర రహదారుల విస్తరణ దగ్గర నుంచి రిమ్స్ సూపర్‌స్పెషాలిటీ భవన నిర్మాణ పనులు, ఆర్కిటెక్షర్ యూనివర్శిటీ నిర్మాణ పనులు, ఉక్కు పరిశ్రమ పనుల్లో పురోగతి, కొప్పర్తి పైప్‌లైన్ పనుల నత్తనడకన సాగుతున్న తీరుపై ప్రశ్నించే నాధుడే కరువయ్యాడు.. ప్రతిపక్ష టిడిపి నుంచి పాలకపక్ష తప్పిదాలను నిలదీసే అవకాశాలు సన్నగిల్లిన నేపథ్యంలో సమగ్ర చర్చ దేవతావస్త్రంలా మారింది. ఇటువంటి పరిస్థితుల నేపథ్యంలో శనివారం జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్న నేపథ్యంలో కథనం..

- కరువు, వరదలపై సమగ్ర చర్చ అవసరం
- ఉక్కు పరిశ్రమ పనుల్లో కొరవడిన పురోగతి
- అన్నమయ్య ప్రాజెక్ట్ నిర్వాసితులకు స్వాంతనేదీ
- 'కొప్పర్తి' పైప్‌లైన్ ఏర్పాటు ఎప్పుడో?!
- నేడు జడ్‌పి సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి - కడపప్రతినిధి

కడప, అన్నమయ్య జిల్లాల్లో కరువు కరాళ నృత్యం చేస్తోంది. పదేళ్లలో ఎన్నడూ లేని రీతిలో క్షామపీడిత పరిస్థితులు నెలకొన్నాయి. మిచౌంగ్ తుపాన్ కారణంగా జిల్లాలో 20 వేల ఎకరాల్లో పంట నేలపాలు కావడం ఆందోళన కలిగిస్తోంది. ఒక వైపు కరువు, మరోవైపు వరద పరిస్థితుల నెలకొన్న నేపథ్యంలో వ్యవసాయ రంగం అథ:పాతాళానికి చేరువైంది. ఇటువంటి పరిస్థితుల్లో కరువు, వరద పరిస్థితుల నుంచి రైతులను ఆదుకోవాలని కోరుతూ తీర్మానాలు చేయాల్సిన అవసరం ఉరుముతోంది. కడప నగరంలో రహ దారుల విస్తరణ ఏళ్ల తరబడి సా...గుతుంతోంది. కడప నగరంలోని ముంపు ప్రాంతాల పరిరక్షణకు ప్రకటించిన స్ట్రోమ్ డ్రెయిన్ పనుల్ని నిధుల కొరత వేధిస్తోంది. ఖరీఫ్‌లో నాలుగింట ఒక వంతు మాత్రమే సాగైన సంగతి తెలిసిందే. ఖరీఫ్ సాగుకు పోటీగా రబీ సీజన్ సాగుతుండడం ఆందోళన కలిగిస్తోంది. రబీ సాగుపై సమగ్రంగా చర్చించాల్సిన అవసరం ఉంది.

అన్నమయ్య, గండికోట నిర్వాసితుల మొర, పింఛా, ఎల్ఎస్‌పి గేట్ల మరమ్మతులు, సర్వరాయసాగర్, బ్రహ్మాసాగర్, చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ పరిధిలోని లింగాల కాల్వ లీకేజీ, యురేనియం పైప్‌లైన్ పనుల పురోగతిపై ప్రధానంగా దృష్టి సారించాల్సి ఉంది. 2021 నవంబర్ వరదల్లో అన్నమయ్య రిజర్వాయర్ మట్టి కట్ట తెగిన సందర్భంగా సుమారు ఆరు గ్రామాల ప్రజానీకం నిర్వాసితులుగా మారిన సంగతి తెలిసిందే. అప్పట్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ నిర్వాసితులను ఆదుకుంటామని హామీ నిచ్చారు. ఇప్పటికీ హామీలో ఆశించిన పురోగతి కనిపించ లేదు. పింఛా, ఎల్ఎస్‌పి గేట్లకు మరమ్మతులు, సర్వరాయసాగర్, బ్రహ్మాసాగర్ లీకేజీల పరిష్కారం, యర్రబల్లి-పార్నపల్లి పైప్‌లైన్ పనుల్లో ఆలస్యం కారణంగా యురేనియం నిర్వాసిత గ్రామాలకు తాగునీటి సమస్య ఎప్పటికి పరిష్కారమవుతుందో తెలియడం లేదు. గండికోట నిర్వాసితులకు రూ. ఏడు లక్షల పరిహారానికి అదనంగా మరో రూ.మూడు లక్షలను అందిస్తామని ఇచ్చిన హామీని నిలుపుకోవడంలో మీనమేషాలు లెక్కిస్తుండడం ఆందోళన కలిగిస్తోంది.

జిల్లా జీవనాడిగా మారిన ఉక్కు పరిశ్రమ ఏర్పాటు పనులకు శంకుస్థాపన చేయడం సరే, పనుల్లో ఎటువంటి పురోగతి కనిపించడం లేదు. 2019 సార్వత్రిక ఎన్నికల ముంగిట తాము అధికారంలోకి వచ్చిన మూడేళ్లలో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీ మూడు అడుగు ముందుకు ఆరుఅడుగులు వెనక్కి చందంగా మారింది. ఈ ఏడాది ప్రారంభంలో జెఎస్‌డబ్ల్యూ ఆధ్వర్యంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు పనులను ప్రారంభించారు. ఇప్పటివరకు ఆశించిన పురోగతి కనిపించక పోవడం విస్మయాన్ని కలిగిస్తోంది. కొప్పర్తికి రూ.150 కోట్ల నీటి సరఫరా పైప్‌లైన్ ఏర్పాటు ప్రక్రియ ఎప్పటికి పూర్తవుతుందో తెలియడం లేదు. ఫలితంగా జిల్లా యువతకు ఉపాధి అవకాశాలు లేకపోవడంతో ఉద్యోగాల కోసం ఇతర రాష్ట్రాలకు, ఇతర దేశాలకు వలసలు వెళ్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికైనా జిల్లా పరిషత్ పాలక వర్గం జిల్లా సమగ్రాభివృద్ధి అర్థ వంతమైన చర్చ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పడంలో సందేహం లేదు.

కెపి ఉల్లి రైతుల్లో అయోమయం



ఉల్లి పేరు వినగానే మార్కెట్లో ఎవరి నోట విన్నా ఘాటు వినిపిస్తుంది. కెపి ఉల్లి (కృష్ణాపురం రకం) సాగు చేసిన రైతు పరిస్థితి మాత్రం అందుకు భిన్నంగా ఉంది. ఈ ఏడాది ఉల్లి ధరలు మార్కెట్లో పర్వాలేదనుకుంటే పండించిన పంటను అమ్మకం చేసేందుకు నానా అవస్థలు పడాల్సి వస్తున్నది. ఎగుమతుల విషయంలో రైతుల కష్టాలను ముఖ్యమంత్రి గుర్తించి కేంద్రంతో మాట్లాడాల్సి ఉంది. ఆయన స్పందనపైనే రైతులు ఆశలు పెట్టుకున్నారు. కెపి ఉల్లి సాగు, రైతుల పరిస్థితి, ప్రభుత్వ కొనుగోళ్లపై ప్రత్యేక కథనం.

మార్చి 31 వరకు ఎగుమతులు నిషేధించిన కేంద్రం

కెపి ఉల్లికి శాశ్వత పరిష్కారం లభించేనా?

అమ్మకాల కోసం రైతుల అవస్థలు

ప్రజాశక్తి - చాపాడు

ఉల్లి ధరలు పెరిగిన సందర్భాలలో అన్ని రకాల ఉల్లిపాయల ఎగుమతులు నిషేదం విధిస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసింది. దీంతో స్థానికంగా విక్రయాలు లేని విదేశీ రకం కెపి ఉల్లి పండించే రైతుల్లో ఆందోళన మొదలైంది. దేశవ్యాప్తంగా ఉల్లి ధరలు రెక్కలు వచ్చిన సందర్భంగా కేంద్రం దిద్దుబాటు చర్యల్లో భాగంగా ఈ నిర్ణయం తీసుకుంటు దేశీయ మార్కెట్లో ఉల్లి లభ్యత పెంచడం ఉల్లి ధరను నియంత్రించే లక్ష్యంగా ఈ నిషేధం విధిస్తున్నారు. డిజి ఎఫ్ టి డైరెక్టర్ జనరల్ (ట్రేడ్)నోటిఫికేషన్ విడుదల చేసిన ప్రతి సారి రైతుల్లో ఆందోళన చెందుతున్నారు. దేశంలో ఉల్లి ధరలు మళ్లీ మండిపోతున్నాయి. చాలా రాష్ట్రాల్లో కిలో ఉల్లి కనీస ధర రూ.50 పైనే పలుకుతోంది. దీంతో వీటి ధరల కట్టడికి కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. 2024 మార్చి 31 వరకు ఉల్లి ఎగుమతుల పై నిషేధం విధించింది.

కెపిఉల్లి సాగు చేసిన రైతులు రూ. 10 సంపాదించుకోవచ్చు అని ఆశించడం సహజం. కానీ పండించిన పంటను అమ్ముకు నేందుకు నానా కష్టాలు పడాల్సి వస్తుంది. సాగుకు రూ. 50 వేల నుంచి 60 వేల వరకు సాగు ఖర్చులు అవుతున్నాయని పేర్కొంటున్నారు. విత్తనాలు కిలో రూ. రూ. 1000 నుంచి రూ. 1500 వరకు వెచ్చించి కొనుగోలు చేసి ఎకరాకు 23 కేజీల చొప్పున వేశారు. నూర్పిడి చేసేందుకు రూ 10 వేలు ఖర్చు అవుతుందని చెబుతున్నారు.

రాయలసీమకు విదేశీ మారక ద్రవ్యం తీసుకువచ్చే అతి పెద్ద పంట కెపి ఉల్లి. అలాంటి విదేశీ ఎగుమతిలను కేంద్ర ప్రభుత్వం నిషేధి ంచడంతో అమ్మకానికి రైతులు నానా అవస్థలు పడుతున్నారు స్థానికంగా అమ్మకం చేయాలంటే దళారులు నిర్ణయించినదే ధర. మైదుకూరు కేంద్రంగా జిల్లాలోని దువ్వూరు, బి.మఠం మండలాలతో పాటు కర్నూలు జిల్లాలో సాగయ్యే ఉల్లికి పలు రోగాలను నయం చేసే గుణం కలిగి ఆరోగ్యప్రదాయిని గాపేరుగాంచింది .రాయల సీమలోని కడప కర్నూలు జిల్లాలో సాగైన ఉల్లిపా యలకు ఈశాన్య ఆసియా దేశాలైన సింగపూర్, మలేషియా, దుబాయ్, హాంకాంగ్, శ్రీలంక దేశాలలో మంచి డిమాండ్ ఉండేది. గత ఏడాది కేంద్ర ప్రభుత్వం ఎగుమతులపై నిషేధం విధిం చింది. మనదేశంలో వినియోగించే ఉల్లిపాయలకు, ఎగుమతుల అవసరాలకు పండించే ఉల్లిపాయలకు వ్యత్యాసం ఉంది. కానీ ప్రభుత్వం ఈ అంశాన్ని పరిశీలించకుండా అన్ని ఉల్లి ఎగుమతులపై నిషేధం విధించింది.

జిల్లాలో మైదుకూరు, దువ్వూరు ఇతర ప్రాంతాలలో ఈ ఏడాది 5000 ఎకరాలలో ఉల్లి పంట సాగైంది. దాదాపుగా 15 వేల టన్నుల వరకు దిగుబడి వస్తుంది .రైతులు ఉల్లి పంటను ఖరీఫ్, రబీ రెండు సీజన్లలోనూ సాగు చేయడం ఆనవాయితీ. ప్రారంభంలో క్వింటా కెపి ఉల్లి ధర రూ. 11వేల తో ప్రారంభమై రూ. 8000 వరకు తగ్గాయి. సాగుకు రూ. 50 వేల నుంచి రూ. 60 వేల వరకు ఖర్చు అయ్యాయి. మార్కెట్ యార్డ్ ద్వారా విక్రయాలు రైతులకు ఉపయోగకరంగా ఉన్నప్పటికీ వారు కొనుగోలు చేసేందుకు విముఖ చూపుతున్నారు. గతంలో రైతులు సంఘంగా ఏర్పడి మార్క్‌ఫెడ్ ద్వారా కెపి ఉల్లి కొనుగోలు చేయాలని నిరసనలు కూడా చేపట్టారు. మనదేశంలో వినియోగించే ఉల్లిపాయలకు ఎగుమతుల అవసరాలకు పండించే కెపి ఉల్లిపాయలకు వ్యత్యాసం ఉంది. ప్రభుత్వం స్పందించి కెపి ఉల్లి ఎగుమతులపై నిషేధం ఎత్తి వేయించి శాశ్వత కెపి ఉల్లి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేస్తే ఉపయోగకరంగా ఉంటుందని రైతులు కోరుతున్నారు.

చాపాడులో సాగైన కెపి ఉల్లి పంట



అమ్మకం కష్టంగా మారుతోంది..

ఉల్లి పంటను నూర్పిడిచేసిన తరువాత అమ్మకాలు చెపడదామంటే కొనుగోల దారులు ముందుకు రావడం లేదు. కెపి ఉల్లి పంటలో ఎన్నో ఏళ్లుగా సాగు చేపడుతూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. ప్రభుత్వం ఎగుమతులపై నిషేధం విధించిన సందర్భంలో అమ్మకం కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వం మార్కెఫెడ్ ద్వారా కెపి ఉల్లి కొనుగోలు చేయాలి.

-రామసుబ్బారెడ్డి , రైతు, దువ్వూరు.

శాశ్వత కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి

కెపి ఉల్లి మన ప్రాంతంలో మాత్రమే సాగు అయ్యే ప్రత్యేక రకానికి చెందింది. సాగుకు అధిక ఖర్చులు అవుతున్నాయి. అమ్మకం సమయంలో చాలా అవస్థలు పడాల్సిన అవసరం ఏర్పడుతుంది. ప్రభుత్వం శాశ్వత కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేస్తే సాగుకు ఆసక్తి ఉంటుంది. కేంద్ర ప్రభుత్వం ఉల్లి ధరలు పెరిగిన సమయంలో ఎగుమతికి పై నిషేధం విధిస్తుండడంతో ఆ ప్రభావం ఉల్లిపై పడుతుంది.

-బి.పెద్ద పుల్లారెడ్డి, చల్లబసాయపల్లె, దువ్వూరు.

గడువులోగా పనులు పూర్తి చేయాలి : కలెక్టర్



పులివెందులలో అభివృద్ధి పనులపై అధికారులకు సూచనలిస్తున్న కలెక్టర్

ప్రజాశక్తి -పులివెందుల రూరల్

పులివెందుల మోడల్‌టౌన్‌లో భాగంగా పట్టణంలో చేపట్టిన అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ విజయరామరాజు అధికారులకు ఆదేశించారు. శుక్రవారం పాడా ఒఎస్‌డి అనిల్‌కుమార్‌రెడ్డితో కలిసి పట్టణంలోని మెడికల్ కళాశాల, మండల మినీ సెక్రటరేట్, సెంట్రల్ బోలే వార్డు పనులను పరిశీలించారు. వివిధ దశల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు వాటికి కేటాయించిన గడువు లోపల పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ఆర్అండ్‌బి అతిథి గృహంలో సిటీ సెంట్రమ్, సెంట్రల్ బోలే వార్డు, మండల మినీ సెక్రటరేట్‌లో జరుగుతున్న పనుల తీరుపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆయా పనుల్లో వేగం పెంచేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవాలో సూచనలు చేశారు. ప్రజలు ఇబ్బందులు పడకుండా పట్టణంలో పనులు చేపట్టాలన్నారు. ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ ఇన్‌ఛార్జి వై.ఎస్. మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ , కమిషనర్ నరసింహారెడ్డి, వివిధ శాఖల ఇఇలు, డిఇలు, సంబంధిత ఎఇలు, మోడల్ టౌన్ ప్రతినిధులు పాల్గొన్నారు **వేంపల్లె :** మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులను కలెక్టం పరిశీలించారు. శుక్రవారం మండలంలోని ఇడుపులపాయ వ్యవసాయ క్షేత్రంలోని వైఎస్ఆర్ ఘాట్ సమీపంలో నిర్మిస్తున్న వైఎస్ఆర్ మెమోరియల్ పార్కు పనులను పరిశీలించి కాంట్రాక్టర్లుకు తగు సూచనలు చేశారు. పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. పర్యాటకులు ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా పనులు చేయాలని కోరారు. నిర్మాణాలు నాణ్యతగా ఉండాలని చెప్పారు. పెండింగ్ పనులపై ఇంజినీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట పులివెందుల ఒఎస్‌డి, ఆర్‌డిఒ వెంకటేష్, వైసిపి చక్రాయపేట మండల ఇన్‌ఛార్జి వై.ఎస్. కొండారెడ్డి, తహశీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

నేడు జాతీయ లోక్ అదాలత్ : జిల్లా జడ్జి

ప్రజాశక్తి-కడప

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్‌ను వినియోగించుకోండి సత్వర న్యాయం పొందాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.శ్రీదేవి, సీనియర్ సివిల్ జడ్జి.ఎస్.బాబా ఫక్రుద్దీన్ ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. న్యూఢిల్లీ జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆదేశానుసారం కడప జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఉదయం 10:30 నుండి సాయంత్రం 5 గంటల వరకు జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 23 బెంచ్‌లు ఏర్పాటు చేశామన్నారు. కడపలో 6, ప్రొద్దుటూరులో 3, రాజంపేటలో1, రాయ చోటిలో3, బద్వేల్‌లో 2, పులివెందుల, కమలాపురం, జమ్మలమడుగు, లక్కిరెడ్డిపల్లి, మైదుకూరు, సిద్దవటం, నందలూరు, రైల్వేకోడూరులో ఒక్కొక్క బెంచిని ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. మరింత సమాచారం కోసం 08562 258622, 244622 సంప్రదించాలన్నారు. ఈమెయిల్ అడ్రస్: districts. ecourts.gov.in/Kadapa, dlsakdp@gmail.com కక్షిదారులు జాతీయ లోక్ అదాలత్‌లో తమ కేసులను రాజి చేసుకుని సత్వర న్యాయం పొందవచ్చని పేర్కొన్నారు. న్యాయవాదులు, రెవెన్యూ అధికారులు, బ్యాంక్ అధికారులు, ఇన్సూరెన్స్ అధికారులు, లేబర్ డిపార్ట్మెంట్ అధికారులు, చిట్ ఫండ్ కంపెనీ ప్రతినిధులు, రవాణా శాఖ అధికారులు, పోలీసు అధికారులు, ఇతర శాఖల అధికారులు జాతీయ లోక్ అదాలత్‌ను జయప్రదం చేయాలన్నారు.

వక్ఫ్ ఆస్తులను రక్షించండి

ప్రజాశక్తి - కడప అర్బన్



జిల్లా వక్ఫ్ బోర్డు జిల్లా అధికారికి వినతి పత్రం అందజేస్తున్ననాయకులు

ముఖ్యమంత్రి జిల్లా, మైనార్టీ మంత్రి నియోజక వర్గంలోనే అత్యధి కంగా వక్ఫ్ ఆస్తులు అన్యాక్రాంతమవుతున్నాయని, వాటిని రక్షించాలని .మైనారిటీ రైట్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు షేక్ దస్తగిరి కోరారు. శుక్రవారం జిల్లా వక్ఫ్ బోర్డు జిల్లా అధికారిని కలిసి వినతిపత్రం అందజేశారు. జిల్లాలో, నగరంలో వక్ఫ్ బోర్డ్ ఆస్తులను పరిరక్షించాలని పేర్కొన్నారు. సూచిక బోర్డులు, ప్రహరీని నిర్మించాలని, భవిష్యత్తు తరాలకు ఉపయోగపడేలా భూములను, ఆస్తులను కాపాడాలని కోరారు. నగరంలో రవి థియేటర్ గ్రూప్స్ వద్ద ఉన్న వక్ఫ్ బోర్డు సూచిక బోర్డు తొలగించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి చెప్పారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ముస్లిం ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మౌలానా జాకీర్ హుస్సేన్, ఎస్ డి పి ఐ జిల్లా అధ్యక్షులు షేక్. చాంద్ బాషా, అన్వర్, జహీర్ పాల్గొన్నారు.

డిగ్రీ సెమిస్టర్ పరీక్షలు 20కి వాయిదా

ప్రజాశక్తి - కడప అర్బన్

యోగి వేమన విశ్వవిద్యాలయం అనుబంధ డిగ్రీ కళాశాలల బిఎ, బికాం, బిఎస్‌సి, బిబిఎ, బిఒక్ 1,3,5 సెమిస్టర్ పరీక్షలు ఈ నెల 15 నుంచి జరగాల్సి ఉండగా 20వ తేదీ నుంచి ప్రారంభమవుతాయని వైవీయూ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ ఎన్.ఈశ్వర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. పలు కళాశాలల నుంచి వచ్చిన విజ్ఞాపన మేరకు విశ్వవిద్యాలయ విసి ఆచార్య చింతా సుధాకర్, రిజిస్టర్ ఆచార్య వై. పి వెంకటసుబ్బయ్య పరీక్షల తేదీల్లో మార్పులు చేస్తూ నిర్ణయం తీసుకున్నారని పేర్కొన్నారు. పరీక్షల తేదీ వారిగా టైం టేబుల్ సంబంధిత కళాశాలలకు పంపామని తెలిపారు. అభ్యర్థులు తమ హాల్ టిక్కెట్లను పరీక్షల ప్రారంభానికి ముందు సంబంధిత కళాశాల ప్రిన్సిపల్స్ నుంచి అందుకోవాలని పేర్కొన్నారు. హాల్ టికెట్టు లేకుండా ఎట్టి పరిస్థితుల్లోనూ అభ్యర్థులకు పరీక్షల హాల్లోకి అనుమతించాలని తెలిపారు.

రసాభాసగా మండల సమావేశం

- ఎంపిపి, సర్పంచ్‌ల మధ్య వాగ్వాదం
- ఎంపిడిఒ కార్యాలయానికి తాళం వేసి సర్పంచ్‌ల నిరసన

ప్రజాశక్తి-ఒంటిమిట్ట

ప్రజా సమస్యలపై చర్చించి పరిష్కరించాల్సిన ప్రజాప్రతినిధులు వాగ్వివాదానికి దిగి మండల సమావేశాన్ని పక్కదారి పట్టించారు. గందరగోళం నేపథ్యంలో అధికారులు సమావేశం మధ్యలోనే బయటకు వెళ్లిపోయారు. చివరకు సర్పంచ్‌లు ఎంపిడిఒ కార్యాలయానికి తాళం వేసి నిరసన తెలియజేశారు. సమావేశానికి హాజరు కావాల్సిన ఎమ్మెల్యే మేడా మల్లి కార్జునరెడ్డి హరితా హోటల్‌లో ఉంటూ ఏమీ చేయలేని స్థితిలో ఉన్నారు. వివరాలు..



ఎంపిడిఒ కార్యాలయానికి తాళం వేస్తున్న సర్పంచ్‌లు

మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం ఉదయం 10.30 గంటలకు ఇన్‌ఛార్జి ఎంపిపి గడ్డం జనార్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎంపిడిఒ సోమవారం ప్రారంభించారు. ముందుగా వైసిపి చెందిన గొల్లపల్లి, గంగపేరూరు సర్పంచులు లక్ష్మినారాయణరెడ్డి, ఓబుల్‌రెడ్డి, శివనారాయణ, మరికొంత మంది సర్పంచులు మాట్లాడుతూ గత సర్వసభ్య సమావేశంలో ప్రవేశపెట్టిన సమస్యలు ఒక్కటీ పరిష్కారం కాలేదని అలాంటప్పుడు సమావేశాలు ఎందుకని ప్రశ్నించారు. అందుకు ఇన్‌ఛార్జి ఎంపిపి స్పందిస్తూ కొద్ది సేపు మౌనంగా కూర్చోవాలని పలుమార్లు సర్ధిజెప్పే ప్రయత్నం చేశారు. ఆగ్రహించిన సర్పంచులు సమావేశంలో సమస్యల గురించి అడిగే హక్కు తమకు ఉందని, అసలు మీరు ఎంపిపి కాదు' అని చెప్పారు. ఇన్‌ఛార్జిఎంపిపి, ఎంపిడిఒ వారిని గట్టిగా వారించి సభకు అంతరాయం కల్గించొద్దని, అలా చేసేవారిపై చర్యలు తీసుకునే అధికారం సభాధ్యక్షులపై ఉంటుందని, ఇష్టం లేకపోతే బయటకు వెళ్లిపోవచ్చని పేర్కొన్నారు. పరిస్థితి గందరగోళంగా మారడంతో అధికారులు సమావేశం నుంచి వెళ్లిపోయారు. సర్పంచులు కూడా సమావేశాన్ని బహిష్కరించి ఎంపిడిఒ కార్యాలయానికి తాళాలు వేసి నిరసన తెలియజేశారు. సమావేశానికి హాజరు కావాల్సిన రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి హరిత హోటల్‌లో ఉన్నట్లు తెలిసింది. విషయంతా ఆయనకు తెలిసినా ఇన్‌ఛార్జి ఎంపిపి, సర్పంచులు అధికార పార్టీకి చెందిన వారు కాబట్టి ఏమీ చేయలేని పరిస్థితి. ప్రజా సమస్యలు పరిష్కరించాల్సిన ప్రజాప్రతినిధులు సమావేశాన్ని పక్కదారి పట్టించి సమయం వృథా చేయడంపై పలువురు విమర్శిస్తున్నారు. సమావేశంలో గిడ్డంగుల శాఖ డైరెక్టర్ ఆకేపాటి వేణుగోపాల్‌రెడ్డి, సర్పంచులు , ఎంపిటిసి నారాయణరెడ్డి, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.



వాగ్వివాదానికి దిగిన ఇన్‌ఛార్జి ఎంపిపి, సర్పంచ్‌లు

'లైంగిక వేధింపులను అరికట్టాలి'

ప్రజాశక్తి - కడప అర్బన్

యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్ మార్గదర్శకమేరకు ఈనెల 4 నుంచి 9వరకు వై వీ యూ జాతీయ సేవా పథకం యూనిట్ - 9 పిఒ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్. కె. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 'మహిళలపై లైంగిక వేధింపులు- ఒక అవగాహన' పై ఉపన్యాస కార్యక్రమం శుక్రవారం కంప్యూటర్ సైన్స్ టెక్నాలజీ విభాగంలో నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డాక్టర్ వెంకట రామిరెడ్డి హాజరై మాట్లాడుతూ విద్యార్థులకు లైంగిక వేధింపుల నివారణ చట్టం , గృహ హింస చట్టం -2005, పని ప్రదేశాలలో మహిళలపై రక్షణ చట్టాల గురించి అవగాహన కల్పించారు. అన్యాయాలపై ధైర్యంగా ప్రశ్నించడంతో పాటు పోరాడాల తెలిపారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ 9 ప్రోగ్రామ్ ఆఫీసర్ దిశా చట్టం ప్రకారం మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను, లైంగిక వేధింపులను, దాడులను అరికట్టేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దిశా చట్టం 2019లో రూపొందించిందన్నారు. ఈ కేసులో 14 రోజుల్లోనే పూర్తిచేసి 21 రోజుల్లో శిక్ష లను అమలు పరచే విధంగా రూపొందించారని తెలిపారు. ఫోక్సో చట్టం ప్రకా రం పిల్లలపై లైంగిక నేరాలు, లైంగిక వేధింపులకు గానూ కనీసం మూడేళ్ల నుంచి పదేళ్ల వరకు శిక్ష విధిస్తారని వివరించారు. ఐపిసి 354 ప్రకారం సోషల్ మీడియా ద్వారా మహిళలను వేధించడం వారిపై అసభ్యకరమైన పోస్టి ంగులను ప్రసారం చేయడం, ఈ-మెయిల్, డిజిటల్ విధానంలో మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే మొదటి తప్పునకు రెండేళ్లు, ఆ తర్వాత తప్పునకు నాలుగేళ్ల శిక్ష పడుతుందని చెప్పారు. కార్యక్రమంలో వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి చీర్ల సురేష్‌యాదవ్

10న సామాజిక సాధికార బస్సు యాత్ర

ప్రజాశక్తి-చెన్నూరు

కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథరెడ్డి ఆధ్వర్యంలో ఈనెల 10న సామాజిక సాధికార బస్సు కొండపేటలో ప్రారంభమౌతుందని, కార్యక్రమానికి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని, మేరుగ నాగార్జున, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆదిమూలం సురేష్, కారుమూరి నాగేశ్వర రావు, సీదిరి అప్పలరాజు, కొలుసు పార్థసారధి, ఎంపీ అవినాష్‌రెడ్డి, ప్రముఖ నటులు అలీ హాజరవుతారని విజయవంతం చేయాలని ఎంపిపి చీర్ల సురేష్‌యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ఎస్‌సి, ఎస్‌టి, బిసి, ఒసి, మైనార్టీలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిందని చెప్పారు. మంత్రి పదవులు మొదలుకొని స్థానిక సంస్థల పదవుల వరకు అన్ని వర్గాలకు సమ ప్రాధాన్యత కల్పించిన ఘనత మన ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి దక్కుతుందన్నారు. చెన్నూరు గ్రామం కొండపేట బ్రిడ్జి వంతెన వద్ద నిర్వహించే బస్సు యాత్రను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో చెన్నూరు సొసైటీ అధ్యక్షులు అల్లి శ్రీరామమూర్తి, తొగట క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ విజయలక్ష్మి, కొండపేట సర్పంచ్ తుంగా చంద్రయాదవ్ బిసి నాయకులు దేవరెడ్డి జగన్నాథం, గడ్డలూరు రామాంజనేయులు, నిత్య పూజయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకొస్తే ఆరు సూత్రాల అమలు

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆరు సూత్రాల అమలు చేస్తారని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రమేష్, పులివెందుల అసెంబ్లీ సమన్వయ కమిటీ సభ్యుడు కేతిరెడ్డి తిరుపాల్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణలో ఆరు గ్యారంటీల పథకాల ద్వారానే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. ఇదే తరహాలో ఆంధ్రప్రదేశ్‌లోనూ ఆరు సూత్రాల అమలు చేస్తారని చెప్పారు. వీటితోపాటు ఆంధ్రప్రదేశ్‌ ప్రత్యేకహోదా, పోలవరం నిర్మాణ బాధ్యత, కడపకు ఉక్కు పరిశ్రమ వంటి అంశాలకు అధిక ప్రాధాన్యతనిస్తామన్నారు. విభజన అనంతరం అధికారంలోకి వచ్చిన టిడిపి, ప్రస్తుత వైసిపి ప్రభుత్వాలు విభజన అంశాలను నెరవేర్చడంలో ఘోరంగా విఫలమయ్యాయని చెప్పారు. అందుకే రాష్ట్ర ప్రజలు కూడా మార్పు కోరుకుంటున్నారని, విభజన అంశాలు కాంగ్రెస్‌తోనే సాధ్యమని వారు వెల్లడించారు. 2024 ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ లో అధికారంలోకి రావడం తథ్యమని వారు తెలిపారు.

తల్లిదండ్రులు సహకరించాలి

ప్రజాశక్తి-చెన్నూరు

భవిత సెంటర్‌కు విభిన్న ప్రతిభావంతుల పిల్లలను పంపడానికి తల్లిదండ్రులు ప్రోత్సహించాలని ఎంఇఒలు గంగిరెడ్డి, సునీత పేర్కొన్నారు. ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని శుక్రవారం చెన్నూరు భవిత సెంటర్‌లో ఐఇఆర్‌టిలు శ్రీదేవి, కళావతి భవిత సెంటర్ ఫిజియోథెరపీ వైద్యురాలు ఎలిజబెత్ రాణి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఇఒలు మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతుల పిల్లలకు భవిత సెంటర్‌లో అనేక మౌలిక సదుపాయాలున్నాయని తెలియజేశారు. పిల్లలకు విద్యతోపాటు కనీస అవసరాలు తీర్చేందుకు ఇద్దరు ఐఇఆర్‌టిలను నియమించామన్నారు. విభిన్న ప్రతిభావంతుల పిల్లలకు వైద్య సేవలు అందించేందుకు ప్రతి బుధవారాము ఫిజియోథెరపీ డాక్టర్‌ను నియమించామని తెలిపారు. పిల్లలకు అందుతున్న ఫిజియోథెరపీ వైద్య సేవలపై డాక్టర్ ఎలిజబెత్ రాణి వివరించారు. అనంతరం పిల్లలకు వివిధ ఆటల పోటీలు నిర్వహించి విద్యాశాఖ అధికారులచే బహుమతులు అందజేశారు. పిల్లలకు పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో చెన్నూరు విద్యార్థులు పాల్గొన్నారు.

హ్యాండ్‌బాల్ పోటీలకు విద్యార్థి ఎంపిక

ప్రజాశక్తి - వేంపల్లె

జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు స్థానిక బాలికల పాఠశాలకు చెందిన కందారి పల్లవి ఎంపికైనట్లు పాఠశాల హెచ్‌ఎం నారాయణమ్మ, ఫిజికల్ డైరెక్టర్ విజయభూపతి తెలిపారు. స్థానిక బాలికోన్నత జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల బాలికల చెందిన 8వ తరగతి విద్యార్థిని కందారి పల్లవి విజయవాడలో నిర్వహించిన ఎస్‌జిఎఫ్ అండర్- 14 విభాగంలో మంచి ప్రతిభ కనబరచి జాతీయ స్థాయికి ఎంపికయ్యారన్నారు. ఈనెల 16 నుంచి 21 వరకు ఢిల్లీలో నిర్వహించే జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీల్లో పాల్గొంటారని చెప్పారు. పల్లవి జాతీయ క్రీడా పోటీలకు ఎంపిక కావడం పట్ల ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేశారు.

రేపు వీరభద్ర స్వామి కల్యాణం

ప్రజాశక్తి-అట్లూరు

కడప మేయర్ సురేష్‌బాబు బంధువుల ఆధ్వర్యంలో మండల పరిధిలోని కొండూరు గ్రామంలో వెలసిన వీరభద్ర స్వామి భద్రకాళి అమ్మవార్ల కల్యాణ మహోత్సవం ఆదివారం వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు, కడప నగరం కొత్తపల్లి కుటుంబ సభ్యులు తెలిపారు. కార్తీక మాసం సందర్భంగా 6వ కల్యాణ మహోత్సవంలో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించాలని అన్నారు. అన్నదానం కూడా ఏర్పాటు చేశామన్నారు.

వాణిజ్య గదుల నిర్మాణం వద్దు : అఖిలపక్షం

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

పట్టణ పరిధిలో వివాదాస్పదంగా నిర్మించే ఈరబావి స్థలంలో వాణిజ్య గదుల నిర్మాణం వద్దని అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక మార్కెట్ యార్డులో శుక్రవారం ఏర్పాటు చేసిన రౌండ్‌టేబుల్ సమావేశంలో నిర్మాణానికి వ్యతిరేకంగా అఖిలపక్షం ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. ముందుగా సిపిఐ నాయకులు కృష్ణమూర్తి మాట్లాడుతూ ప్రభుత్వ స్థలంలో వాణిజ్య గదులు నిర్మించి రామాలయ కమిటీ పేరుతో ఖర్చు చేస్తామనడం సమంజసం కాదని, ఈ విషయంపై పెద్దలు ఒకసారి ఆలోచించాలని సూచించారు. వైసిపి నాయకులు చెన్న కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఉన్న నాలుగు సెంట్ల స్థలంలో మూడు సెంట్లు ఆక్రమించి వాణిజ్యం గదులను నిర్మించడం దారుణమని తెలిపారు. పట్టణంలోని ప్రజలందరికీ సంబంధించిన విలువైన స్థలంలో జరిగే నిర్మాణాలను ఉపసంహరించుకోవాలని కోరారు. ఈరబావి అభివృద్ధి ముసుగులో అధికారులను అడ్డం పెట్టి ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించడం సరికాదని, కాంగ్రెస్ నాయకులు చాలా ఆలయాలు పూజలు జరగక దీనస్థితిలో ఉన్నాయని తెలిపారు. సిపిఎం నాయకులు బయన్న మాట్లాడుతూ హిందూ ధార్మిక సంస్థ ప్రభుత్వ భూమిని కేటాయించాలని ఎక్కడా లేదని, రామాలయానికి సంబంధించిన హిందూ ధార్మిక సంస్థ కాదు కదా కమిటీ కూడా లేదన్నారు. టిడిపి నాయకులు నాగేశ్వరావు మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగపడే స్థలాన్ని కొంత ఆలయ కమిటీ పేరుతో కేటాయించడం దారుణమని, ఆ స్థలంలో ఏకంగా ఎమ్మెల్యే భూమి పూజ చేయడం ఆశ్చర్యంగా ఉందని అన్నారు. ఏది ఏమైనా స్థలంలో వాణిజ్య గదులను నిర్మించకూడదని అన్నారు. అఖిలపక్షం ఆధ్వర్యంలో తహశీల్దార్‌, ఎమ్మెల్యే, మున్సిపల్ కమిషనర్‌ను కలిసి వినతి పత్రం అందిస్తామని తెలిపారు. సమావేశంలో సిపిఐ, సిపిఎం, వైసిపి, టిడిపి, కాంగ్రెస్ పార్టీల నాయకులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అఖిలపక్ష నాయకులు

అక్రమాలపై విజిలెన్స్ అధికారులచే విచారిస్తాం

- ఎస్ఎస్ఎ పిఒ అంబవరం ప్రభాకర్‌రెడ్డి

ప్రజాశక్తి - ఖాజీపేట

మండలంలోని ముత్తులూరుపాడు ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన నాడు-నేడు పనుల్లో చోటు చేసుకున్న అక్రమాలపై విజిలెన్స్ అధికారులతో విచారించి, బాధ్యులపై చర్యలు తీసుకుంటామని జిల్లా సర్వ శిక్ష అభియాన్ ప్రాజెక్టు డైరెక్టర్ అంబవరం ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నాడు-నేడు పనుల్లో చోటు చేసుకున్న అక్రమాలపై పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్, గ్రామస్తుల ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టారు. నాడు - నేడు కార్యక్రమంలో ప్రభుత్వం మంజూరు చేసిన బిల్లుల మొత్తానికి, చేపట్టిన పనులకు ఏమాత్రం పొంతనలేదని, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్ కలిసి అక్రమాలకు అవినీతికి పాల్పడ్డారని గ్రామస్తులు, పాఠశాల చైర్మన్ సర్వ శిక్ష అభియాన్ అధికారి దృష్టికి తీసుకొచ్చారు. చేపట్టిన పనులలో నాణ్యత ప్రమాణాలు ఏమాత్రం పాటించలేదని నాసిరకం చేపట్టడంతోపాటు పాత గదులకే కొత్తగా పనులు చేశారని ఆరోపించారు. పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యుల ఆమోదం లేకుండానే నాడు - నేడు పనులు ఎలా చేపడతారని గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కొంగాని రామాంజనేయులు యాదవ్, రమణ తదితరులు అధికారులను ప్రశ్నించారు. నాడు - నేడు కార్యక్రమం ద్వారా జరిగిన పనులపై విజిలెన్స్ అధికారులతో విచారణ చేయిస్తామని, బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పాఠశాల అభివృద్ధికి తగిన్ని నిధుల మంజూరుకు కృషి చేస్తానని గ్రామస్తుల సహకారం పాఠశాలలకు ఎంతో అవసరం అని ఆయన చెప్పారు.నాడు - నేడు పనులు త్వరగా పూర్తయ్యేలా తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంఇఒ నాగస్వర్ణ లత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



రికార్డులు పరిశీలిస్తున్న పిఒ ప్రభాకర్‌రెడ్డి

జగన్ పాలనలో రైతులకు న్యాయం : జడ్‌పిటిసి



రైతులకు పివిసి పైపులను పంపిణీ చేస్తున్న జడ్‌పిటిసి రవికుమార్‌రెడ్డి

ప్రజాశక్తి - వేంపల్లె

జగన్ ప్రభుత్వ పాలనలో రైతులకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో సబ్సిడీతో పివిసి పైపులు పంపిణీ చేస్తున్నట్లు జడ్‌పిటిసి రవికుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం వేంపల్లెలోని వ్యవసాయ కార్యాలయం వద్ద 50 శాతం సబ్సిడీతో పివిసి పైపులను రైతులకు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్సిడీ పివిసి పైపుల పంపిణీ కార్యక్రమాన్ని జడ్‌పిటిసి, ఎపిఐఐసి డైరెక్టర్ చంద్ర ఓబుల్ రెడ్డి, ఎంపిపి లక్ష్మి గాయత్రీ ప్రారభించారు. ఈ సందర్భంగా జడ్‌పిటిసి మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 400 వందల మంది రైతులకు సబ్సిడీ కింద పివిసి పైపులను రైతులకు అందజేసినట్లు తెలిపారు. ఒక్కొక్క రైతుకు రెండు ఇంచి పైపులు 45 పైపులు, రెండున్నర ఇంచి పైపులు అయితే 30 పైపులు, నాలుగు ఇంచి పైపులు అయితే 20 పైపులు రైతులు పంపిణీ చేసినట్లు తెలిపారు. రైతులకు మంచి చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం 50 శాతం సబ్సిడీతో ఇచ్చినట్లు చెప్పారు. ఎంపీ అవినాష్ రెడ్డి జిల్లా కలెక్టర్, ఒఎస్‌డితో మాట్లాడి పులివెందుల నియోజకవర్గంలోని ఏడు మండలాలకు 50 శాతం సబ్సిడీతో పిబిసి పైపులను సరఫరా చేయడం సంతోషకరమని చెప్పారు. రైతులందరూ జగన్ ప్రభుత్వాన్ని మరచి పోకుండా గుర్తు పెట్టుకోవాలని కోరారు. సాగునీటి సమస్య వచ్చే పరిస్థితి ఉండడంతో సబ్సిడీతో పైపులను సరఫరా చేసినట్లు చెప్పారు. జగన్ ప్రభుత్వంలో ఇలాంటి పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో ఇచ్చారు కాని మార్కెట్ రేటుకు ప్రభుత్వం ఇచ్చిన రేటుకు పెద్ద వ్యత్యాసం లేదన్నారు. ప్రస్తుతం జగనన్న ప్రభుత్వం సరఫరా చేసిన పైపుకు మార్కెట్ ధరకు రూ 300 వ్యత్యాసం ఉందని తెలిపారు. రైతులకు లబ్ధి చేయాలనే ఉద్దేశంతోనే పైపులు పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు చెప్పారు. కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రాచినేని వేణు, మాజీ ఎంపిటిసి కంచెర్ల గంగరాజు, కేకే ఖాదర్, వ్యవసాయ అధికారులు, రైతు భరోసా కేంద్రం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

రాయలసీమ అస్తిత్వ పోరాటానికి సవాళ్లు

రేపు 'నీటి అవగాహన.. రాయలసీమకు రక్ష' పుస్తకావిష్కరణ సభ

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

రాయలసీమ అస్తిత్వ పోరాటానికి అనేక రకాల సవాళ్లు ఎదురవుతున్నాయని ఆ సవాళ్లను అధిగమించడానికి రాయలసీమ సమాజంలో చైతన్యం పెంపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని విప్లవ రచయితల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు వరలక్ష్మి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక సృజన సామాజిక వేదిక కార్యాలయంలో 'నీటి అవగాహన రాయలసీమకు రక్ష' పుస్తకావిష్కరణ సభకు సంబంధించి కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మనం నివసిస్తున్న నేల గురించి మనకు తెలిసింది ఎంత? మన ప్రాంత సమగ్ర అభివృద్ధికి మన వద్ద ఉన్న ప్రణాళికలు ఏమిటి? అనే విషయంలో రాయలసీమ ఉద్యమం చేసిన కృషిని సమాజంలోకి తీసుకు వెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షుడు బొజ్జ దశరదరామిరెడ్డి రాయలసీమ నీటి లెక్కలతో సహా ఈ ప్రాంత వ్యవసాయ అభివృద్ధికి సంబంధించిన సమగ్ర సమాచారం ఆ పుస్తకంలో వెలువరించారన్నారు. రాయలసీమ వెనుక బడ్డానికి ముఖ్యంగా ఈ ప్రజల్లో అవగాహన కొరవడ్డమే కారణంగా ఆమె తెలిపారు. రాజకీయ అవసరాల కోసం తప్ప ప్రజా సంక్షేమం, ప్రాంత సమగ్ర అభివృద్ధి పట్ల పార్టీలకు స్పష్టత లేదన్నారు. రాయలసీమ ఉద్యమం ఈ ప్రాంతం పట్ల వెనుకబాటుతనంపై అనేక పోరాటాల నేపథ్యంలో విస్తృత అవగాహనను పెంపొందించిందన్నారు. ఇంకా గ్రామీణ స్థాయి ప్రజల వరకు తీసుకువెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ఆదివారం ఉదయం 10 గంటలకు మున్సిపల్ హైస్కూల్ ఆవరణలోని స్త్రీ శక్తి భవన్‌లో పుస్తకావిష్కరణ పరిచయ సభ ఉంటుందని ఆమె తెలిపారు. ఈ సభకు జిల్లా వ్యాప్తంగా రైతులు, మేధావులు, ప్రజాసంఘాల కార్యకర్తలు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో రాయలసీమ విద్యావంతుల వేదిక జిల్లా కన్వీనర్ హమీద్, రాష్ట్ర కో-కన్వీనర్ మహమూద్, సృజన సామాజిక వేదిక శ్రీనివాసులురెడ్డి, పౌర హక్కుల సంఘం కార్యవర్గ సభ్యుడు సురేష్, జెవివి రాష్ట్ర ఉపాధ్యక్షులు తవ్వా సురేష్ రెడ్డి, రాయలసీమ విద్యార్థి శక్తి కార్యదర్శి హరిత, రాయలసీమ మహిళా శక్తి కార్యదర్శి వడ్ల లక్ష్మీదేవి, చైతన్య మహిళా సంఘం కార్యదర్శి పద్మ పాల్గొన్నారు.



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఆయా సంఘాల నాయకులు

ఆక్రమణదారులను అదుపు చేయాలి

- మాల మహానాడు జిల్లా అధ్యక్షులు బిర్రు నెల్సన్ కుమార్

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

జిల్లాలో ఆక్రమణదారులను అదుపు చేయకుంటే ఎస్‌సి, ఎస్‌టి కులాల వారి ఇళ్ల స్థలాలు, భూములు పూర్తిగా కోల్పోవాల్సి వస్తుందని జిల్లా మాల మహానాడు అధ్యక్షులు బిర్రు నెల్సన్ కుమార్ తెలిపారు. శుక్రవారం స్థానిక మాల మహానాడు కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బిర్రు నెల్సన్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో పేదలకు ప్రభుత్వం ఇళ్ల స్థలాలను, భూములను అనుభవం కోసం ఇస్తే వాటిని అగ్రకులాల వారు దౌర్జన్యంతో ఆక్రమించి భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. కొంతమంది రెవెన్యూ అధికారులు నిజాయితీతో పని చేస్తూ ప్రజల అభిమానాన్ని పొందుతుంటే మరి కొంతమంది అగ్రకులస్తులతో లాలూచీపడి మాల, మాదిగ మరియు ఎస్టీ కులాల వారిని చిన్నచూపు చూస్తున్నారన్నారు. గోపవరం మండలం మడతల వారి పల్లెలో ట్రైలర్స్‌కు ప్రభుత్వం ఇళ్ల స్థలాలు మంజూరు చేసిందన్నారు. అందులో మర్ల వెంకటమ్మ భర్త వెంకటసుబ్బయ్యకు సర్వే నంబర్లు 1021, ప్లాట్ నెంబర్ 70 లో కేటాయించగా ఆ స్థలంలో వారి కుమార్తె వెంకటరమణమ్మ ఇల్లు నిర్మిస్తే అదే గ్రామంలోని అగ్రకులాల వారు దౌర్జన్యంగా ఆక్రమించుకున్నారని వాపోయారు. కులం పేరుతో దూషించి బయటకి గెంటేశారన్నారు. ఇదే విషయాన్ని గోపవరం పోలీస్ స్టేషన్‌లో, జిల్లా ఎస్‌పి దృష్టికి తీసుకెళ్తే సివిల్ పంచాయితీలని చెప్పి కేసును తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రెవెన్యూ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ అగ్ర కులస్తుల వారి యొక్క అడుగుజాడల్లో నడుస్తున్నారన్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు పోలీసు యంత్రాంగం కలిసి పనిచేసి ఆక్రమణదారులకు తగిన బుద్ధి చెప్పకుంటే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుందన్నారు. ఇదే విషయంపై మాల మహానాడు జిల్లా కమిటీ తరపున భవిష్యత్ కార్యాచరణ త్వరలో ప్రకటించి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో మాల మహానాడు కమిటీ సభ్యులు, బాధితులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా మాల మహానాడు అధ్యక్షులు బిర్రు నెల్సన్ కుమార్

సామాజిక ఆరోగ్య కేంద్రంలో అన్నదానం

ప్రజాశక్తి-చాపాడు : మైదుకూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం పిఎం ఎస్‌కె ఆరోగ్య పరీక్షలు నిమిత్తం వచ్చిన గర్భిణులకు చాపాడు మండలం అల్లాడుపల్లెకు చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి పెరుగు నారాయణ యాదవ్ ఆర్థిక సాయంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సుమారు 130 మందికి అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాత మాట్లాడుతూ అన్ని దానా ల్లోకెల్లా అన్నదానం గొప్పదని, అందులోను గర్భిణులకు, రోగులకు అన్నదానం చేసే అవకాశం రావడం చాలా అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. కార్యక్రమంలో కొండపల్లి శేషగిరిరావు, గుత్తి వీరకిషోర్ యాదవ్, నారాయణ యాదవ్, వాగ్దాడం శివ శంకర్, ఇమ్మడిశెట్టి సతీష్ బాబు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



అన్నదానం చేస్తున్న నిర్వహిస్తున్న నారాయణ యాదవ్



పాదయాత్రలో విజయమ్మ, రితీష్‌రెడ్డి, రోషన్న

ప్రజా సమస్యల పరిష్కారం కోసమే పాదయాత్ర

ప్రజాశక్తి-కలసపాడు

ప్రజా సమస్యల పరిష్కారం కోసమే పాదయాత్ర చేపట్టామని మాజీ ఎమ్మెల్యే విజయమ్మ పేర్కొన్నారు. ఆమె కుమారుడు రితీష్‌రెడ్డి చేపట్టిన రెండవ రోజు పాదయాత్ర స్థానిక చిత్తా కళ్యాణమండపం నుంచి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ పాదయాత్రకు గ్రామగ్రామాన ప్రజల నుంచి పెద్ద ఎత్తున ఆదరణ లభిస్తోందని పేర్కొన్నారు. రితీష్ రెడ్డి మాట్లాడుతూ బద్వేల్ నియోజకవర్గం ఏడు మండలాల్లో ఉన్న ప్రజలు, పార్టీ మీద అభిమానంతో కదలి వచ్చి తనతోపాటు పాదయాత్రలో పాల్గొంటున్నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సమస్యలను తీర్చేందుకు రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాల్సిన బాధ్యత అందరిపై ఉందని చెప్పారు. ప్రస్తుతం ప్రభుత్వం చేసిన ఆగడాలను, దౌర్జన్య కాండలను తిప్పికొట్టేందుకే ప్రజలంతా ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో టిడిపి అభ్యర్థి బి. రోశన్న, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ రంతు, ఇమామ్ హుస్సేన్, కృష్ణారెడ్డి, కలసపాడు మండల అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి, ఉపాధ్యక్షుడు పట్టాభిరెడ్డి, ప్రత్యేక సలహాదారుడు నాగేశ్వరరావు, తిరుపాల్‌రెడ్డి, తెల్లపాడు మాజీ డీలర్ రోషిరెడ్డి, మాజీ మండల బీసీ సెల్ అధ్యక్షుడ జయరాం, మండల టిడిపి నాయకులు సలీం, దుగ్గిరెడ్డి, కొండారెడ్డి, భాస్కర్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, భద్రయ్య, స్వర్ణ ప్రభాకర్, చిన్నపరెడ్డి వెంకటరెడ్డి, చెన్నారెడ్డి పల్లె శేఖర్ రెడ్డి, లక్ష్మి రెడ్డి, లింగారెడ్డి పల్లి మస్తాన్, శేషయ్య, రంగారెడ్డి, పాల్గొన్నారు.

రూ.150 కోట్లకు ఆదాయపు పన్ను చూపించారా?

- ఎమ్మెల్యేకు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి సూటి ప్రశ్న?

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

తనకు, తన కుటుంబ సభ్యులకు మొత్తం ఆస్తి రూ.150 కోట్లు అని శుక్రవారం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి వెల్లడి ంచిన నేపథ్యంలో, ఆర్జించిన ఆస్తులకు ఇన్‌కమ్ టాక్స్ కట్టారా?, రిటర్న్సు ఫైల్ చేశారా? రూ.150 కోట్లు ఎలా వచ్చా యి? అంటూ ప్రొద్దుటూరు టిడిపి ఇన్‌ఛార్జి జి.వి. ప్రవీణ్‌కుమార్‌రెడ్డి సూటిగా ప్రశ్నించారు. శుక్రవారం టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. అభివృద్ధి, ప్రజా సమ స్యలు, ప్రభుత్వ పనితీరు గురించి తాను విమర్శలు చేస్తుంటే ఎమ్మెల్యే రాచ మల్లు తన ఆస్తులను వెల్లడిస్తున్నారని వాపోయారు. ఇది ప్రజలను మభ్యపెట్టే డైవర్షన్ పాలిటిక్స్ అని పేర్కొన్నారు. గడచిన ఎన్నికలలో తన ఆస్తి రూ.1.20 కోట్లని ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొన్న ఎమ్మెల్యే రాచమల్లు నాలుగున్నరేళ్లల్లో రూ.150 కోట్లు ఎలా సంపాదించారో ప్రజలకు తెలియజేయాలని ఆయన డిమాండ్ చేశారు. రూ.150 కోట్ల ఆస్తులకు సంబంధించిన టాక్స్ ఫైలింగ్ ఇన్ఫర్మేషన్‌ను పాత్రికేయులకు వెల్లడించాలని బహిరంగ సవాల్ విసిరారు. రానున్నది టిడిపి ప్రభుత్వమేనని, తమ ప్రభుత్వ హయాంలో స్పెషల్ ఆఫీసర్‌ను నియమించి ఎమ్మెల్యే అక్రమాలను బయటపెడతానని చెప్పారు. ప్రొద్దుటూరు టిడిపి ఎమ్మెల్యేగా తనను రానున్న ఎన్నికలలో ప్రజలు గెలిపిస్తే తనకున్న విజన్ ద్వారా ప్రొద్దుటూరులో శాంతియుత వాతావరణం కల్పించి, అభివృద్ధి చేస్తానని అన్నారు. తన విజన్ ఏమిటో రానున్న ఎన్నికల సమయంలో ప్రజల ముందు ఉంచుతానని ఆయన అన్నారు.



విగ్రహ ప్రతిష్టాపనలో ప్రముఖులు

ఘనంగా భైరవ స్వామి విగ్రహ ప్రతిష్టాపన

ప్రజాశక్తి-పోరుమామిళ్ళ

పట్టణ మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ ఆధ్వర్యంలో భైరవ స్వామి ప్రతిష్ట వనమహోత్సవ కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మొదట తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే విజయమ్మను, ప్రస్తుత తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బొజ్జ రోషన్నను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిష్ట కార్యక్రమానికి విచ్చేసిన 5 వేల మంది భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లను రాయల్ సేవా సమితి సభ్యులు సమకూర్చారన్నారు. కార్యక్రమానికి ఎమ్మెల్సీ గోవింద్ రెడ్డి, అచలానంద ఆశ్రమం పీఠాధిపతి విరిజానంద స్వామి, సరస్వతీ పీఠాధిపతి శివ రామకృష్ణయ్య , రాయల సేవా సమితి గౌరవ అధ్యక్షులు బొల్లు రామ్మోహన్ , సంఘం నాయకులు పి వి ఎస్ మూర్తి, నారాయణస్వామి, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

మహారాజశ్రీ నాలుగవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, కడప

O.S.No. 1021/2021

ఎమ్.రంగారెడ్డి, తండ్రి నారాయణరెడ్డి, హిందూ, వయసు సుమారు 70 సంIIలు, డోర్‌నెం.45/462-2, బాలాజినగర్, కడప. **...వాది**

Vs

పి.వెంకటసుబ్బయ్య, తండ్రి వెంకటస్వామి, హిందూ, వయస్సు సుమారు 46 సంIIలు, వ్యాపారం, డోర్‌నెం.45/437, బాలాజీనగర్, కడప. **...ప్రతివాది**

సమను

పై నెంబరు దావాను బాండు బాపతు విషయమై దాఖలు చేసినందున ఇందు విషయమై ఆక్షేపణలు ఉన్న ఎడల పై కోర్టులో 20.12.2023వ తేదీన పగలు 10.30 నిIIలకు ఖుద్దునగానీ, వకీలు వారి ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనిఎడల సదరు విషయమై మీ పరోక్షమున విచారించి తీర్మాణము చేయుదురని తెలియజేయడమైనది.

ఎమ్.నాగిరెడ్డి

వాది తరపు న్యాయవాది

మహారాజశ్రీ ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, కడప

S.O.P.No. 10/2023

1. ఎమ్.గంగిరెడ్డి, తండ్రి లేట్ పెద్ద గంగిరెడ్డి, హిందూ, వయసు సుమారు 60 సంIIలు,
2. ఎమ్.రామిరెడ్డి, తండ్రి లేట్ పెద్దగంగిరెడ్డి, హిందూ, వయసు సుమారు 55 సంIIలు,
3. ఎమ్.ఎరికలరెడ్డి, తండ్రి లేట్ పెద్దగంగిరెడ్డి, హిందూ, వయసు సుమారు 50 సంIIలు,

నివాసము డోర్‌నెం.1/53,చీమలపెంట గ్రామం, పెండ్లిమర్రి మండలం, కడప జిల్లా.

...పిటీషనర్లు

Vs

Nill. **...రెస్పాండెంట్లు**

నోటీసు

పై నెంబరు కేసును పిటీషను దాఖలా డబ్బులను తీసుకొనుటకు గాను సక్సెషన్ సర్టిఫికేట్ కోరుచూ దాఖలు చేసినందున ఇందు విషయమై ఎవ్వరికైనా ఆక్షేపణలు ఉన్న ఎడల పై కోర్టులో 11.12.2023వ తేదీన ఉ.10.30 నిIIలకు ఖుద్దున గానీ, వకీలు వారి ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు తెలుపుకొవలెను. లేని ఎడల సదరు విషయమై పరోక్షముగా విచారించి తీర్మాణము చేయుదురని తెలియజేయడమైనది.

ఎమ్.నాగిరెడ్డి

పిటిషనర్ల తరపు న్యాయవాది

IN THE COURT OF THE IV ADDITIONAL DISTRICT JUDGE :: KADAPA

G.W.O.P. No. 39 / 2023

1. Gopavaram Rami Reddy S/o Rami Reddy, aged about 81years, Hindu, Resident of 2/125 Krishnampalli, T Challagirigella Panchayath, Porumamilla Manda1, Kadapa District.
2. Gopavaram Venkata Lakshumma, W/o Gopavaram Rami Reddy, aged about 77 years, Hindu, Resident of 2/125, Krishnampalli, T Challagiri gella Panchayath, Porumamilla Mandal, Kadapa District.
3.Gopavaram Rama Karthik Reddy S/o late Gopavarm Jaya Rami Reddy, aged about 16 years,
4. Gopavaram Thanusree Kowsalya Reddy D/o late Gopavaram jaya Rami Reddy, aged about 14 years,

Petitioner No.3 and 4 are being minors represented by their grandparents i.e.,petitioner No.1and 2.

...Petitioners

Vs

To whom so ever concern.

...Respondent

GWOPలో జనరల్ నోటీసు

క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని మైనర్‌లు అయిన 3 మరియు 4వ పిటిషనర్ల తండ్రి ఆస్తి అయితే ఈ యొక్క మైనర్‌లు అయిన 3 మరియు 4వ పిటిషనర్ల తల్లి 2011వ సంవత్సరంలో మరణించినది ఆ తరువాత యొక్క మైనర్ లు అయిన 3 మరియు 4వ పిటిషనర్ల తండ్రి ఉపాది నిమిత్తం కువైట్ దేశం వెళ్ళి అక్కడ రోడ్డు ప్రమాదంలో 15.2.2023వ తేదీన మరణించడం జరిగినది కావున తల్లిదండ్రులు ఇరువురు లేనందున మైనరు అయినటువంటి 3 మరియు 4వ పిటిషనర్ల గారికి ఈ దిగువ చూపిన ఆస్తి నందు హక్కు కలిగి ఉన్నందున మరియు కువైట్‌లో రోడ్డు ప్రమాదం జరిగి వీరి తండ్రి మరణించడం జరిగినది కావున వీరికి రావలసిన డెత్ కాంపెంజేషన్ మొత్తం కోసం వారి తరపున మొదటి మరియు రెండవ పిటిషనరులు వ్యవహారము నడిపివలెనని బావించి 3 మరియు 4వ పిటిషనర్ల సంరక్షకులుగా వారి అబ్బ (నాయనగారి నాన్న), నాయనమ్మ అయిన 1 మరియు 2వ పిటిషనర్లను నియమించుటకు పై కోర్టు నందు పిటిషన్ దాఖలు చేసిఉన్నారు. ఇందుకు ఎవ్వరికైనా అభ్యంతరము మరియు ఆక్షేపణలు ఉన్న యడల 18.12.2023వ తేదీన ఉదయం 10.30 గంటలకు పై కోర్టు నందు నేరుగా కానీ లేక లాయరు ద్వారా కానీ హాజరు అయ్యి ఆక్షేపణ ఉన్న యడల అట్టి ఆక్షేపణ లిఖిపూర్వకముగా కోర్టు నందు దాఖలు చేయవలెను, లేనంతట పరోక్షంలో తీర్మానించెదరు.

SCHEDULE

1) All piece and parcel of the Agricultural lands situated in YSR Kadapa District, Porumamilla Mandal, T Challagirigela village, bearing Sy.Nos.
1. Sy.No.332 to an extent of Ac.0 .18 cents
2. Sy.No.334/1 to an extent of Ac.0.74 cents
3. Sy.No.336 to an extent of Ac.0.36 cents
4. Sy.No.337 to an extent of AC.0.13 cents
5. Sy.No.413/1 to an extent of AC.0.07 cents
6. Sy.No.337/1 to an extent of AC .1.14 cents
7. Sy. No.323 to an extent of AC .0.50 cents.

Claim for death compensation amount in respect of Minors father laTe Gopavaram Jaya Rami Reddy S/o Rami Reddy, who died in Kuwait.

//By order of the Court//

G.RAMALINGA REDDY
B.A.,LL.B.,
Advocate for Petitioners,
Kadapa.